www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -82 శనివారం 21 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# చర్చలకు సిద్ధం..

## కానీ ఆ హక్కులు వదులుకునే ప్రసక్తి లేదు



- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించకపోవడమే వివాదానికి కారణమని వెల్లడి
- ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం
- రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టీకరణ

హైదరాబాద్,**జూన్ 20,ప్రజావినికిడి:** గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...



## యోగాతో యోగ్యత

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

హైదరాబాద్,**జూన్ 20,ప్రజావినికిడి:** యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. **మిగతాది 2లో...**

## మేడిగడ్డ ఎఫెక్ట్...

### నీటిపారుదల శాఖ ఈఎన్సీ

## అనిల్ కుమార్‌పై బదిలీ వేటు

- నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ (జనరల్) జి. అనిల్ కుమార్‌పై బదిలీ
- ఎలాంటి పోస్టింగ్ చూపకుండా ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశం
- మేడిగడ్డ బ్యారేజీ గ్రౌటింగ్ అంశంలో ప్రభుత్వ ఆగ్రహమే కారణం

హైదరాబాద్,**జూన్ 20,ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ జి.అనిల్ కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనకు తదుపరి పోస్టింగ్ ఎక్కడా కేటాయించకుండా, తక్షణమే ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక బదిలీ వెనుక మేడిగడ్డ ఆనకట్ట గ్రౌటింగ్‌కు సంబంధించిన వివాదమే ప్రధాన కారణంగా తెలుస్తోంది.

మిగతాది 2లో...






2లో

## అమెరికా పర్యటన కంటే ఒడిశాకే ప్రాధాన్యత

### ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా..

నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

- ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ మొదటి ఏడాది పాలనను కొనియాడిన ప్రధాని



2లో

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

-ఇంగ్లీష్ ఒక వారధిలాంటి భాష మాత్రమే

అమిత్ వాఖ్యలకు రాహుల్ కౌంటర్

# 'యోగాంధ్ర'తో ప్రపంచం ఏపీ వైపు చూస్తోంది...

## కూటమి నేతలను అభినందించిన మోదీ

విశాఖ చేరుకున్న ప్రధాని ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్, లోకేశ్

ఏపీ నేతల సమష్టి కృషి ప్రశంసనీయమన్న ప్రధాని మోదీ



### నేడు విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం

విశాఖపట్నం**జూన్ 20,ప్రజావినికిడి:** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,



విశాఖ ఎంపీ భరత్‌లతో ప్రధాని ప్రత్యేకంగా సమావేశమై చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని, దీని ద్వారా ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని ప్రధాని మోదీ అభినందించారు. ఏపీ నేతల సమష్టి కృషి, పనితీరు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ ప్రశంసించారు**మిగతాది 2లో...**

## కొండా మురళిపై ముప్పేట దాడి



2లో.

## కోర్టు తీర్పు వచ్చాకే స్థానికం

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మ హేష్ గౌడ్



## 'యోగాంధ్ర'తో ప్రపంచం

# ఏపీ వైపు చూస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)
విమానాశ్రయం నుంచి ప్రధాని నేరుగా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడి నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లారు. ఈ రాత్రి ఆయన అక్కడే బస చేస్తారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం విశాఖపట్నం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్వహించే భారీ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని యోగాసనాలు వేయనున్నారు. కార్యక్రమాలు ముగిసిన అనంతరం, ఉదయం 11:50 గంటలకు ఆయన ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 5 లక్షల మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, తద్వారా ప్రపంచ రికార్డు సృష్టించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

**సాగర తీరం వెంబడి అపూర్వ ఘట్టం**

ఈ మెగా ఈవెంట్ కోసం విశాఖ ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు సుమారు 34 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని యోగా వేదికగా తీర్చిదిద్దారు. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేశారు. ప్రతి 40 అడుగులకు ఒక చిన్న వేదికను నిర్మించారు. ఈ ఏర్పాట్ల దృష్ట్యా, శుక్రవారం (జూన్ 20) నుంచే బీచ్ రోడ్డులో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కార్యక్రమంలో పాల్గొనేవారికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా ప్రవేశం కల్పిస్తారు. ప్రతిఒక్కరికీ ఉచితంగా యోగా మ్యాట్, టీ షర్టులు అందజేస్తారు.

**రూ.62 కోట్లతో విస్తృత ఏర్పాట్లు**

సుమారు 62 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఈ



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాల్గొనేవారి సౌకర్యార్థం 3 వేల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఐదు కంపార్ట్‌మెంట్‌లకు ఒక వైద్య శిబిరాన్ని, ప్రధాన వేదిక వద్ద పది పడకల తాత్కాలిక ఆసుపత్రిని సిద్ధం చేశారు. ప్రజల తరలింపు కోసం 3,600 ఆర్టీసీ బస్సులతో పాటు 7,295 ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేశారు.

**వర్షం వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

ఒకవేళ శనివారం వర్షం కురిస్తే, కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మైదానంలో సుమారు 20 వేల మంది గిరిజన విద్యార్థులతో ప్రత్యేక యోగా కార్యక్రమం కూడా జరగనుంది. ఇక్కడ కూడా పది పడకల ఆసుపత్రిని నిర్మించారు.

**భద్రత, పర్యవేక్షణ**

ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 10 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, బీచ్ రోడ్డు వెంబడి 2 వేల సీసీ కెమెరాలను అమర్చారు. కార్యక్రమ పర్యవేక్షణకు 26 మంది ప్రముఖ యోగా గురువులు, 1500 మంది శిక్షకులు, 6300 మంది వాలంటీర్లు సేవలందించనున్నారు. తూర్పు నౌకాదళం కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటోందిబీ వారి ఆధ్వర్యంలో 11 యుద్ధ నౌకలపై యోగా సాధన చేయనున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్ కోసం ఐఎన్ఎస్ డేగ నుంచి కమాండ్ గెస్ట్ హౌస్ వరకు పోలీసులు ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించారు.
ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, యోగా కార్యక్రమం కోసం బీచ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచామని ఆయన వివరించారు. ఈ అపూర్వ ఘట్టం ద్వారా యోగా ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# చర్చలకు సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)
"పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది" అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి భేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. "ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.
ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు" అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. "నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు.
"విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. దీనిపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. గోదావరిలో 968 టీఎంసీలు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కానీ, కేటాయించిన నీటిని వాడుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదాలు తలెత్తుతున్నాయి" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాద పరిష్కారానికి ఎలాంటి కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీశ్ రావులేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లైజనింగ్ అధికారిగా పని చేస్తున్నారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, అమిత్ షా గతంలో అన్నారని గుర్తుచేశారు. దీనిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# యోగాతో యోగ్యత

(మొదటి పేజీ తరువాయి)ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

## నీటిపారుదల శాఖ ఈఎన్సీ
# అనిల్ కుమార్‌పై బదిలీ వేటు

(మొదటి పేజీ తరువాయి)
మేడిగడ్డ బ్యారేజీకి గ్రౌటింగ్ పనులు చేపట్టడం వల్ల, నిర్మాణానికి సంబంధించిన సమగ్రమైన పరీక్షలు నిర్వహించేందుకు వీలు లేకుండా పోయిందని జాతీయ ఆనకట్టల భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ తన తుది నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. ఎవరి ఆదేశాల మేరకు ఈ గ్రౌటింగ్ పనులు చేపట్టారనే అంశంపై ప్రభుత్వం అనిల్ కుమార్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అంశం ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి సమావేశంలో కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది.
ఇదిలా ఉండగా, మరో వివాదం కూడా అనిల్ కుమార్ బదిలీకి కారణంగా చెబుతున్నారు. ఈఈ నూనె శ్రీధర్‌ను బదిలీ చేసినప్పటికీ, ఆయన పాత స్థానంలోనే కొనసాగేందుకు అనిల్ కుమార్ సహకరించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాలన్నింటినీ తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం, ఈఎన్సీ జనరల్ హోదాలో ఉన్న అనిల్ కుమార్‌ను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అనిల్ కుమార్ స్థానంలో, చీఫ్ ఇంజినీర్‌గా ఉన్న అంజద్ హుస్సేన్‌కు ఈఎన్సీ జనరల్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను అప్పగించారు. అంజద్ హుస్సేన్ ఇప్పటికే ఈఎన్సీ (అడ్మిన్)గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో ఆయన రెండు కీలక పోస్టుల్లోనూ కొనసాగనున్నారు. ఈ మేరకు నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం మెమో జారీ చేశారు.

## ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే

న్యూఢిల్లీ,, **జూన్ 20,ప్రజావినికిడి:**ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని, హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.

# అమెరికా పర్యటన కంటే ఒడిశాకే ప్రాధాన్యత

న్యూఢిల్లీ,, **జూన్ 20,ప్రజావినికిడి:**
అమెరికా పర్యటనకు రావాలంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని తాను సున్నితంగా తిరస్కరించానని, ఒడిశా పర్యటనకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒడిశాలో పర్యటించిన ఆయన, జగన్నాథుని భూమికి రావడం తనకెంతో ముఖ్యమని పేర్కొన్నారు. అంతకుముందు బీహార్‌లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ, మధ్యాహ్నం ఒడిశా చేరుకుని రోడ్ షో, బహిరంగ సభలో పాల్గొన్నారు.
జీ7 సదస్సు కోసం కెనడా వెళ్లినప్పుడు ట్రంప్ ఫోన్ చేసి, వాషింగ్టన్ మీదుగా వెళ్లాలని సూచించారని, విందులో పాల్గొని చర్చించుకుందామని చెప్పారని అన్నారు. "జగన్నాథుని క్షేత్రానికి వచ్చేందుకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని నేను వినమ్రంగా తిరస్కరించాను" అని మోదీ బహిరంగ సభలో వెల్లడించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వ తొలి ఏడాది పాలనను ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. "ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది. పూరీ జగన్నాథ ఆలయానికి చెందిన నాలుగు ద్వారాలను, రత్న భండార్‌ను తిరిగి తెరిపించింది" అని ఆయన అన్నారు.

## కోర్టు తీర్పు వచ్చాకే స్థానికం

హైదరాబాద్**జూన్ 20,ప్రజావినికిడి:**



: కోర్టు తీర్పు వెలువడగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎ న్నికల గురించి మంత్రులెవరూ మాట్లాడరాదని ఆయన సూచించారు. పార్టీ కార్యకర్తల్లో అనవసరమైన గందరగోళానికి దారి తీయవద్దని ఆయన శుక్రవారం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న దే తమ లక్షమని ఆయన తెలిపారు. స్థానిక సం స్థల ఎన్నికలు కోర్టుతో ముడిపడి ఉన్న అంశం కాబట్టి ఎవరూ మాట్లాడరాదన్నారు. ఎవరైనా మాట్లాడితే అనవసరంగా వివాదస్పదమవుతుందని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో తానే పో టీ చేస్తానంటూ మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు అజారుద్దీన్ చేసిన వ్యాఖ్యల గురించి ప్ర శ్నించగా, అజర్ తన అభిమతాన్ని చెప్పారని, అ లా ఆశించడంలో తప్పేమి లేదన్నారు. అయితే పార్టీ తరఫున పోటీ చేయడానికి ఉత్సాహం చూ పించే అభ్యర్థులందరి పేర్లను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళతామని, ఎంపిక అధిష్ఠానం చే స్తుందని ఆయన వివరించారు. గతంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికే టిక్కెట్ ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకునే సాంప్రదాయాన్ని వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. అయితే బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ సాంప్రదాయానికి తెర దించారని ఆయన విమర్శించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో వెనకడుగు వేసేది లేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి చేపల పులుసు ఆరగించి ఆంధ్రకు అనుకూలంగా ఎవరు మాట్లాడారో, తెలంగాణ వాటా తాకట్టు పెట్టారో అందరికీ తెలుసునని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.

**కొండా మురళీ వ్యాఖ్యలపై విచారణ కమిటీ నియామకం**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యల గురించి ప్రశ్నించగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ కోసం పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. నివేదిక సాధ్యమైనంత త్వరగా ఇవ్వాల్సిందిగా పరిశీలకులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అయితే రెండు వైపులా ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. పార్టీ తరపున నియమించిన పరిశీలకుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలన చేసి నివేదిక ఇస్తుందని ఆయన వివరించారు. పార్టీలో ఎంత పెద్ద వారైనా ఇలా నష్టం కలిగించినట్లయితే సహించేది లేదన్నారు.

# కొండా మురళిపై ముప్పేట దాడి

హన్మకొండ:**జూన్ 20,ప్రజావినికిడి:**
మాజీ ఎంఎల్‌సి కొండా మురళి పార్టీ పై ఎమ్మెల్యేలపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటుగా సమాధానం చెప్పారు. గురువా రం సాయంత్రం వరంగల్‌లో కొండా మురళి చేసిన వ్యా ఖ్యల నేపథ్యంలో శుక్రవారం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, బస్వరాజు సారయ్య, మేయర్ సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి హాజరయ్యారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పరంగా మాట్లాడుకోవడం జరిగిందని, పార్టీ గీత దాటి కొండ మురళీ మాట్లాడటం పద్ధతి కాదన్నారు. నేతలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. కులాలు అడ్డు పెట్టకుని నచ్చినట్లుగా మాట్లాడుతామంటే కుదరదని, ఇక్కడ అన్ని కులాల వారు ఉన్నారని అన్ని కులాలతో కలుపుకుని పోతున్నామని అన్నారు. ఇలా కులాల పేరుతో దూసిస్తే వారు చేసిన పాపాలు పోతాయా అంటూ కొండా మురళిని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పార్టీ పరంగా, లేదా ఇతర సమస్యలు



ఇబ్బందులు ఏమైనా ఉంటే పార్టీ నాయకత్వానికి చెప్పుకోవాలి కానీ, ఇలా నోటికి వచ్చినట్లు అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదని, ఇలా మాట్లాడి మీ సీనియారిటీకి రాజకీయకి మిరే దెబ్బ తీసుకుంటున్నారని హెచ్చరించారు. ఈపాపాలను తాము ఎక్కువ కాలం మోయలేమని స్పష్టం చేశారు. పార్టీ అధినాయకత్వం ఈ అంశంపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో గొడవ పెట్టాలని చూస్తున్నారని, ఇందులో తాడోపేడో తేల్చాల్సిందేనని అన్నారు. ఇలాంటి వారి వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని, అందరం కలిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యిల కోట్ల రూపాయలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడి చిల్లర రాజకీయ చేసే వారి వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని, ఇలాంటి వారిపై అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అధిష్టానానికి దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం అందిస్తామని తెలిపారు.

# తనువును,మనస్సును ఆత్మను ఏకం చేసే ఒక సాధనం యోగ..

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

**కేంద్ర మంత్రి, జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో విజయవంతమైన 11 వ అంతర్జాతీయ యోగ కార్యక్రమము..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్)** :కేంద్ర బొగ్గు అదేవిధంగా గనుల శాఖ మంత్రి,బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం ఒక రోజు కౌంట్‌డౌను కార్యక్రమములో ముఖ్య అతిధులు జిష్ణు దేవ్ వర్మ తెలంగాణ రాష్ట్ర గవర్నర్,వెంకయ్య నాయుడు మాజీ ఉపరాష్ట్రపతి, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి తదితర ముఖ్య నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య పాల్గొన్నారు. అదేవిదంగా ఈ కార్యక్రమం లో సినీ ప్రముఖులు,యోగ సంస్థలు,పాఠశాల విద్యార్థులు,క్రీడాకారులు ,మహిళలు కళాకారులూ బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,యోగా..మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని, యోగాసనాల ప్రాధాన్యతని బట్టి శ్రీ నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి ఐనా తరువాత వారి విజ్ఞప్తి కారణముగా ఐక్య రాజ్య సమితి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు.అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవంగా దాదాపు 186 దేశాలు అధికారికంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఇప్పుడు యోగ అంతర్ జాతీయం ఐపోఇంది అదేవిదంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం.ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా"అనే థీమ్ తో 2025 లో మోడీ నేతృత్వంలో కొనసాగుతుందని అన్నారు.శారీరక,మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు. యోగ ద్వారా ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి గొప్పతనం తెలుస్తుందని అన్నారు.యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఉపయోగ పడుతుందని,దీని ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక స్థితి,భౌతికంగానే కాకుండా మానసికమైన వివత్వం లభిస్తుందని అన్నారు.అదేవిదంగా 21న యోగ దినోత్సవాన్ని మన షాద్ నగర్ పట్టణం లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం లో అందరూ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం లో షాద్ నగర్ నుండి పతాంజలి యోగా సమితి సభ్యులు,యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్,మల్చలం మురళి,ప్రశాంత్ ముదిరాజ్,హరి భూషణ్ పటేల్,సత్యనారాయణ,జె నర్సింహా,మంగళి రమేష్,సాయి గణేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ లో నేటి నుండి జూన్ 23 వరకు తగ్గింపు ధరలు..





**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హిమాయత్ నగర్ షోరూంలో శుక్రవారం నాడు ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా షోరూం మేనేజర్ రాజు మాట్లాడుతూ అద్వితీయమైన కళానైపుణ్యంతో రకరకాల బంగారు అభరణాలు, వజ్రాలతో పొదిగిన నగలు వివిధ రకాల ఎన్నో డైజైన్లతో నూతన వస్తువులు వచ్చాయన్నారు. వివాహం,పార్టీ సంబురాల కోసం "ఎరా' అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి,ప్రెష్యా జాతిరత్నా భరణాల సముదాయం, "ఎత్నిక్స్' హస్తకళా నైపుణ్యతతో తయారైన అభరణాలు,"జోల్' అధునాతన డిజైన్లతో తెలికపాటి అభరణాలు ఉంటాయన్నారు. పిల్లల కోసం స్టార్లెట్ అభరణాలు కూడా ఉన్నాయన్నారు. వీటన్నింటిపై జూన్ 23 వరకు 25 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ విచ్చేసి నూతన బంగారం, వజ్రాభరణాలను కొనుగోలు చేయాలని ఆకాంక్షించారు.

# మీరే భారతి ప్రాణాలు.. జాతి చేతిలో బాణాలు..

**మీ కోసమే కళాశాల భవనం నిర్మాణం.. మీ ఫలితాలతోనే నా సహకారానికి సార్ధకత..**

**ఇంటర్మీడియట్ విద్యార్థులతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం.. అందరు విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భారత వనికి మీరే ప్రాణాలు.. మీరు అనుకుంటే సాధించగలరు అద్భుతమైన ఫలితాలు.. చక్కగా చదవండి.. భవితవ్యం వైపు ఎదగండి.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన ఆయన విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు బాగా చదివి ఉన్నతికి ఎదగాలని ఉద్దేశంతోనే విరాళాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని అత్యధునిక వసతులతో నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజన వసతిని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన సహకరించేందుకు తాను సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ప్రభుత్వం కూడా విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యారంగాన్ని దినదినాభివృద్ధి చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొందుర్గులో ఏకీకృత పాఠశాల వంటి కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధి పురోగతివైపు నడుస్తుందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,ఇబ్రహీం, ముబారక్,మంగులాల్ నాయక్,మానపాటి ప్రదీప్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఈ విద్యార్థులు భేష్..**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఈసారి ఎప్పుడూ లేనంతగా మంచి ఫలితాలు రాగా వీరిలో పదిమంది విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా 90 శాతానికి పైగా మార్కులను సాధించి భేష్ అనిపించారు. ఆయా విద్యార్థులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు.బైపిసి విద్యార్థి ఆయేషా బేగం 430/440 మార్కులతో 98 శాతం గ్రేడ్ సాధించగా, ఎంపీసీ విద్యార్థి శ్రావణి 452/470 మార్కులతో 96% గ్రేడ్ సాధించింది.ఇక హెచ్ ఈసీ విద్యార్థి శిరీష 477/500తో 95%, సీఈసీ విద్యార్థి శివరామకృష్ణ 468/500తో 94 శాతం, సీసీ విద్యార్థి రహాని పర్వీన్ 458/500 మార్కులతో 92 శాతం ఫలితాలను సాధించారు. ఇక ఒకేషనల్ కోర్సులకు చెందిన విద్యార్థులలో మానస 493/500 99 శాతం, నికిత 480/500 96%,శృతి 475/500 95%,శైలజ 471/500 తో 94%, రజిత 467/500 తో 93% మార్కులను సాధించారు. వీరందరిని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే ఇదే విధంగా భవిష్యత్తు వైపు మేధస్సుతో అడుగులు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు సయ్యద్ సాదిక్,మహమ్మద్ ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జాజాల చంద్రశేఖర్,రాయికల్ శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ మంగులాల్ నాయక్,కేశంపేట మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డిగూడెం అశోక్,మానపాటి ప్రదీప్ కుమార్, కళాశాల లెక్చరర్లు జ్ఞానేశ్వరరావు, ఉమారాణి తిరుపతి శ్రీదేవి అరుంధతి జ్యోతి కిరణ్ రెడ్డి రాఘవేందర్ మల్లేశం రాంజీ భాస్కర్ గౌడ్ కిషోర్ కుమార్ శ్వేత చిరంజీవి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## దూలపల్లిలో మధుర ఫ్యామిలీ రెస్టారెంట్

**ప్రారంభోత్సవం చేసిన మైనంపల్లి హనుమంతరావు..**





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దూలపల్లి మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మధుర ఫ్యామిలీ రెస్టారెంట్ ను వెంకటరామిరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకోగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఈ రెస్టారెంట్ ద్వారా కష్టమర్లకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందిస్తూ వారి మన్ననలు పొందాలన్నారు. రెస్టారెంట్ నిర్వాహకులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మా రెస్టారెంట్లో టిఫిన్స్ వెజ్ నాన్ వెజ్ బిర్యానీలు పులావులు మంచి క్వాలిటీతో అందరికీ అందుబాటులో ఉండే రేట్లతో లభ్యమవుతాయని తెలియజేశారు. కష్టమర్లు మధుర ఫ్యామిలీ రెస్టారెంట్ ఆహారం ఆస్వాదించాలని. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, స్నేహితులు స్థానిక ప్రజలు,యాజమాన్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు పలు ఆహ్వానాలు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు,వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీవిప్,ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నా తనను కలవవచ్చని అన్నారు.

## అభివృద్ధి పనుల్లో జాప్యం జరగొద్దు,

**సమన్వయం తో పని చేయండి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు అధికారులను ఆదేశించారు.అదే విధంగా వర్షాకాలం దృష్ట్యా సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జరుగుతున్న చెరువుల పురారుద్ధరణ పనుల వేగం పెంచి త్వరగా పూర్తి అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.బిటి రోడ్డు నిర్మాణ పనులకు అవసరమయ్యే మట్టిని సమీప ప్రాంతాల నుంచి తీసుకోవడానికి అనుమతించాలని కోరారు.అభివృద్ధి పనుల్లో జ్యాప్యం నివారించాలని కోరారు.అంచు కుంటకు మరుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ మధుసూదన్ రెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,ఏ.ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నందిగామ మండల నికి చెందిన జిల్లేల రాం రెడ్డికి మంజూరైన 1,60,000 చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సాదిక్,రవి కుమార్ గుప్తా,శ్రీధర్ రెడ్డి,సీతారాం,శ్రీహరి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖరుల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఓగ్గు కిషోర్

**అసోసియేషన్ ఎన్నికల్లో 30 ఓట్లు సాధించిన యువ కిషోరం - ముచ్చటగా మూడోసారి అధ్యక్షునిగా కిషోర్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్)** షాద్ నగర్ దస్తావేజు లేఖరుల అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఒగ్గు కిషోర్ గెలుపొందారు. శుక్రవారం జరిగిన దస్తావేజు లేఖరుల అసోసియేషన్ ఎన్నికల్లో ముగ్గురు పోటీ చేశారు. ఒగ్గు కిషోర్,మామిడిపల్లి శరత్, బసవరాజుల ఈ ఎన్నికల్లో పోటీపడ్డారు. మొత్తం 42 మంది దస్తావేజు లేఖరుల సభ్యుల సంఖ్య మధ్య ఎన్నికలు జరిగాయి. ఇందులో ఒగ్గు కిషోర్ కు ఏకంగా 30 ఓట్లు పోలవగా, మామిడిపల్లి శరత్ కు 4 ఓట్లు, బసవరాజుకు ఎనిమిది ఓట్లు వచ్చాయి. దీంతో 30 ఓట్లు సాధించిన ఓగ్గు కిషోర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఎలక్షన్ కమిటీ సభ్యులుగా వెంకటయ్య,వహాబ్ ఖాన్,ఇఫ్తేకార్ లు వ్యవహరించారు.ఈ నేపథ్యంలో ఒగ్గు కిషోర్ ముచ్చటగా మూడవసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. రెండుసార్లు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో కూడా భారీ ఓట్లు సాధించి మరోసారి అధ్యక్ష హోదాను నిలబెట్టుకున్నారు.

దస్తావేజు లేఖరుల సంక్షేమానికి కృషి..

షాద్ నగర్ దస్తావేజు లేఖరుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు ఒగ్గుకిషోర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా మరో పర్యాయం పోటీ జరిగినప్పటికీ తనపై ఎంతో విశ్వాసంతో భారీగా ఓట్లు వేసి తనను గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దస్తావేజు లేఖరుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని కిషోర్ పేర్కొన్నారు. తన గెలుపుకు సహకరించిన సహచర దస్తావేజు లేఖరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభ వెల్లువిరువడం ఆనందాన్నిస్తుంది..

## కనుల పండుగగా సీతరాముల వారి పల్లకి సేవ.

**ఆలయ కమిటీ సభ్యులు భక్తులు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆధ్యాత్మిక శోభను వెల్లు విరిసేలా ఉత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది - షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**







**ప్రజావినికిడి, (షాద్ నగర్):** పట్టణంలోని హాజీపల్లి రోడ్డు విజయనగర్ కాలనీ లోని శ్రీ సహస్ర లింగేశ్వర వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి 41 రోజులుగా చేస్తున్న పారాయణం శుక్రవారంతో ముగిసింది ఈ సందర్భంగా శ్రీ రామదూత ఆశ్రమం ఆమనగల్ నిర్వాహకులు శ్రీ శివానంద స్వామి గుగిళ్ళ బాలగోపాల్ దంపతులు కుటుంబ సభ్యులతో ఆయన లక్ష్మీ గణపతి హోమం చేయించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని పూజలు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తుల కోసం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణకు ఎమ్మెల్యే శంకర్ ఆర్థిక సహకారం అందించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కు భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఇచ్చిన ఎలుకుర్తి నారాయణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శంకర్ అభినందించి శాలువాతో సన్మానించారు.

అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్రీ శివానంద స్వామి మాట్లాడారు భగవద్గీత



ఒక పుస్తకం కాదని ప్రతి వ్యక్తి, సమాజం కు ఒక దిక్సూచి అని వివరించారు . భగవద్గీత పఠనం తో జీవితంలో ప్రతి సమస్య సంతోషానికి పరిష్కారం దొరుకుతుందని వివరించారు . విష్ణు సహస్రనామ పారాయణతో కలిగి ఆనంద ం అనంతమని చెప్పారు

శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం షాద్నగర్ షాద్నగర్ శాఖ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా సంవత్సరం పొడుగునా చేస్తున్న పారాయణం అభినందనీయమని షాద్నగర్ శాఖ అందరికీ ఆదర్శంగా ఉందని వివరించారు భగవద్గీతలో ఉండే శ్లోకాలు సంఖ్య కనుగుణంగా పారాయణం సభ్యులు ఉండాలని ఆ దిశగా కమిటీ కృషి చేయాలని కోరారు

విష్ణు సహస్రనామ పారాయణం మండలి భవన నిర్మాణం కు స్థలం ఇచ్చిన దాత ఎలుకుర్తి నారాయణ ఎలుకుర్తి శ్రీనివాస్ స్వామీజీ సన్మానించారు

ఈ సందర్భంగా వందలాదిక తరలివచ్చిన భక్తులతో సీతారామ ఆంజనేయ స్వామి విగ్రహాలతో విజయనగర్ కాలనీ వెంకటరమణ కాలనీ లోని విధులలో పల్లకి సేవ నిర్వహించారు. దీంతో వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో మారు మోగిపోయింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కొనసాగించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్ రెడ్డి బాలగోపాల్ ప్రభాకర్ రెడ్డి, ఎలికట్ట వెంకటరెడ్డి, బాలయ్య, భగవంత్ గౌడ్,జనార్దన్ గౌడ్, ఇ వెంకట్ రెడ్డి, మల్చలం రాము, యాదగిరి, శ్రీనివాస్ ,లింగం, మల్పెద్ది శ్రీనివాస్. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ షాద్నగర్ అధ్యక్ష కార్యదర్శులు స్వరాజ్ బాబు, నక్క నరసింహులు, కోశాధికారి మాణిక్యం, జనార్ధన్, ఆంజనేయులు, విజయరత్నం, మాధవాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అకునూరు విశ్వం అగునూరు బస్వం,కొంకల చెన్నయ్య ,శ్రీకాంత్ రెడ్డి,ఇబ్రహీం, మాధవులు, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, ప్రదీప్,దేవాలయ పరిసర కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన పాలన తిరిగి రావాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం..

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్..




**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):** ,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి కల్ల బొల్లి మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినందుకు తలదించుకోవాల్సి వస్తుందంటున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు ఎస్,వెంకటేష్ కుర్మ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్, వెంకటేష్ కురుమ అన్నారు.ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికి ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీరా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతోసుఖసంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు.రైతుబంధు, రైతు బీమా,నిరంతర విద్యుత్తు సరఫరా, వృద్ధులు వికలాంగులు వితంతువులకు పింఛన్లు నూతన రేషన్ కార్డులు కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే చెందుతుందన్నారు. కోట్లాది రూపాయలను వెచ్చించి కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించిన ఘనుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన కొనసాగించే అవగాహన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కనీసం రైతులకు ప్రజలకు కోతలులేని విద్యుత్తును సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక రాష్ట్రాన్ని ఏం పాలిస్తుందని ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు నచ్చిన ప్రజలు మెచ్చిన పాలన తిరిగి రావాలంటే రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీతోనే అది సాధ్యమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో పరిపాలన చేత కాదని ఇప్పటికే చేతులెత్తేసరని స్పష్టం చేశారు. మహిళలు అడగకుండానే ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టి మహిళలు మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితిని తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ ప్రజల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గల ఐదు డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అపరిశుభ్రత వాతావరణంలో ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారులు సైతం పనిచేయడం లేదని ఆయన దుయ్యబట్టారు. కార్పొరేట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకి బుద్ధి చెప్పడమే ప్రజల లక్ష్యంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుంటే బిజెపి కాంగ్రెస్ పార్టీలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నా రన్ని ప్రజా సమస్యలతో తమకేమి సంబంధం అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్ రాఘవేంద్ర యాదవ్ సొమ శ్రీనివాస్ గుప్తా రాజేష్ యాదవ్ ఎడ్ల కాడి సూర్యం భూదేవి అరుణ రెడ్డి మైసి రెడ్డి భగవాన్ దాస్ భాస్కర్ చిరంజీవి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి..

## ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** గిరిజన వసతి గృహ విద్యార్థులు ఎవరికైనా సమస్యలు ఏర్పడితే వెంటనే ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ నాయకులు విద్యార్థులకు సూచించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ఎస్టి బాలుర వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలో చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తారని అలాగే హాస్టల్ విద్యార్థులు వారికి ఎటువంటి సమస్యలున్న ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని వారికి విజ్ఞప్తి చేసారు అలాగే హాస్టల్ ఉండే విద్యార్థులకు సౌకర్యాలు సరిగ్గా లేకపోయినా ఆహార నాణ్యత లోపించిన ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురవాలి అని అన్నారు.అలాగే విద్యార్థులు మానసిక ఒత్తికిడి లోనుకకూడదు అలాగే భద్రత విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే కచ్చితంగా ఉంటే మాకు చెప్పండి అని వారు విద్యార్థులతో అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జి.శివ శంకర్,అదిల్,హాస్టల్ వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పల్లి లో ఘనంగా దండు ఇస్తారి జన్మదిన వేడుకలు..






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి జన్మదిన వేడుకలను శుక్రవారం సుల్తాన్ పల్లి గ్రామంలో, గ్రామస్తులు, యువకులు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మండలం సర్పంచుల అధ్యక్షులు దండు ఇస్తారీ పుట్టినరోజు వేడుకలను స్వగ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. దండు ఇస్తారి జన్మదిన సందర్భంగా ఎల్గాని ప్రభాకర్ గౌడ్,గోసుల మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్నేహితులు, సన్నిహితులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దండు ఇస్తారు మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని గ్రామ ప్రజల సహకారం, గ్రామ ప్రజల ఆదరణ ఎప్పటికీ మర్చిపోనని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ ఇండియా విమానానికి తప్పిన ప్రమాదం..

## రన్ వే పైకి రాగానే సాంకేతిక లోపం గుర్తించి ఫ్లైట్ నిలిపివేసిన పైలెట్..




**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 10,** శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎయిర్ ఇండియా విమానానికి పెనుప్రమాదం తప్పింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం శంషాబాద్ ఎయిర్పోర్ట్ రన్ వే పైకి రాగానే సాంకేతిక లోపం గుర్తించి ఫ్లైట్ నిలిపివేసిన పైలెట్ హైదరాబాద్ నుండి ముంబై వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం గుర్తించి,రన్ వే పైనే ఫ్లైట్ నిలిపివేసిన పైలెట్ టేక్ ఆఫ్ అవ్వకముందే లోపం బయటపడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు మరో విమానంలో ప్రయాణీకులను ముంబై తరలించిన ఎయిర్ ఇండియా సిబ్బంది.

# నాగులమ్మ దేవాలయంలో 18 వ వార్షికోత్సవంలో పాల్గొన్న మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 20,** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీలోని క్వార్టర్స్ లోని నాగులమ్మ దేవాలయంలో 18 వ వార్షికోత్సవం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులకి తీర్థప్రసాదాలు చిలుకూరి బీరప్ప అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ జై సిద్ధప్ప బి రవి కాంత్ రెడ్డి ఎం రాఘవరెడ్డి డి రాజేష్ బి శివకుమార్ ఈ నర్సింగ్ రావు బి బీరప్ప భక్తులు తదితరులు తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.

## మణికొండ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు

# ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంపు..

### భారత వికాస్ పరిషత్ ప్రాంత ప్రెసిడెంట్ శేఖర్ గుప్తా..

### మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూన్ 20**,భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత సంపర్క్ వైస్ ప్రెసిడెంట్ రఘు సతీష్ కుమార్ మెడికోవర్ హాస్పిటల్,మాదాపూర్ సహకారంతో మనికొండ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు సిబ్బందికి తేదీ 20 జూన్ 2025 శుక్రవారం సుమారు 300 మహిళా కార్మికలకు సిబ్బందికి ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించటం జరిగింది.భోజన సదు పాయాలు రఘు సతీష్ కుమార్,కే వెంకటరెడ్డి, లాంకో హిల్స్ ద్వారా కల్పించ బడినది.ప్రతి ఒక్కరికి బ్లడ్ ప్రెజర్స్ టెస్ట్ ర్యాండం షుగర్ టెస్ట్ హార్ట్ రేటు ఈసీజీ పలమరి నరి ఫంక్షన్ టెస్ట్ మెమోగ్రఫీ క్యాన్సర్ టెస్టు జనరల్ ఫిజియో డాక్టర్ ద్వారా కన్సల్టేషన్ గైనకాలజీ కన్సల్టేషన్ డెంటల్ ఐ టెస్టు ఎనిమీ ఆ టెస్టు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఫ్రీగా మెడిసిన్స్ కూడా ఇవ్వడం జరిగింది. దీనికి భారత వికాస్ పరిషత్ ప్రాంత ప్రెసిడెంట్ శేఖర్ గుప్తా, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, జిజాభాయ్ మణికొండ బ్రాంచ్ ప్రెసిడెంట్ పెంటారెడ్డి,సెక్రటరీ బాల భారతి,ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ హరిహర అజయ్ కుమార్, ఆహ్వానితులుగా సన్నిహితులు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,బీరప్ప, శ్రీ సిద్ధప్ప,రవి కాంత్ రెడ్డి, వందన రాఘవరెడ్డి, కె.వెంకటరెడ్డి లాంకో హిల్స్,దేవరపల్లి రమణారెడ్డి గారలు వచ్చి దీపప్రజ్వలన గావించి క్యాంపును ప్రారంభించడం జరిగింది.దీనిలో కొంతమందికి రక్తహీనత, కొంతమందికి షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవి.జనరల్ చెకప్ చేసి వారి రుగ్మతలను బట్టి మందులు పంపిణీ చేయడం జరిగింది.

## శంషాబాద్ మున్సిపల్ వందరోజుల

## ప్రణాళికను అడిగి తెలుసుకున్న

### తెలంగాణ సి ఎస్ రామకృష్ణారావు..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 20,** శంషాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో కి తెలంగాణ సి ఎస్ రామకృష్ణారావు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వందరోజుల ప్రణాళికను అడిగి జరిగే సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో పాటు అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి మున్సిపాలిటీ కమిషనర్ సుమన్ రావు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సిఎస్ కె రామకృష్ణారావు మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఉన్న మున్సిపల్ ఆఫీస్ పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు శంషాబాద్ మున్సిపల్ ఆఫీస్ పర్యవేక్షణ చేసి మున్సిపల్ కార్యాలయం ముందు మొక్కలు నాటారు అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశం లో పాల్గొని వందరోజుల ప్రణాళిక ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శానిటేషన్ గాని డ్రైనేజ్ రోడ్డు వ్యవస్థలలో సమస్యలు ఉంటే తెలుసుకొని సమస్యలను పరిష్కరించాలని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని నీటి సమస్యలు డ్రైనేజ్ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పునరుద్దిస్తూ ప్రభుత్వానికి నివేదికను పంపాలని అన్నారు.

## కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

## పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు...

### కోర్టును సమయం కోరిన తీన్మార్ మల్లన్న!



హైదరాబాద్,**జూన్ 20,ప్రజావినికిడి:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఒక నకిలీ వీడియోను సృష్టించి, ప్రచారం చేశారంటూ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా మేడిపల్లి పోలీసులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో జరిగిన విచారణలో కేటీఆర్, జగదీశ్ రెడ్డిల తరఫున న్యాయవాది రమణారావు తమ వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు సరికాదని, అవి తప్పుగా నమోదు చేయబడ్డాయని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు పేర్కొన్న సెక్షన్లకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు.

అనంతరం, ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న తీన్మార్ మల్లన్న తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.

# ఆధ్యాత్మిక శోభ వెల్లువిరువడం ఆనందాన్నిస్తుంది..

## కనుల పండుగగా సీతరాముల వారి పల్లకి సేవ.

### ఆలయ కమిటీ సభ్యులు భక్తులు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆధ్యాత్మిక శోభను వెల్లు విరిసేలా ఉత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది - షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి, (షాద్ నగర్):**పట్టణంలోని హాజీపల్లి రోడ్డు విజయనగర్ కాలనీ లోని శ్రీ సహస్ర లింగేశ్వర వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి 41 రోజులుగా చేస్తున్న పారాయణం శు క్రవారంతో ముగిసింది

ఈ సందర్భంగా శ్రీ రామదూత ఆశ్రమం ఆమనగల్ నిర్వాహకులు శ్రీ శివానంద స్వామి గుగిళ్ళ బాలగోపాల్ దంపతులు కుటుంబ సభ్యులతో ఆయన లక్ష్మీ గణపతి హోమం చేయించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని పూజలు చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తుల కోసం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణకు ఎమ్మెల్యే శంకర్ ఆర్థిక సహకారం అందించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కు భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఇచ్చిన ఎలుకుర్తి నారాయణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శంకర్ అభినందించి శాలువాతో సన్మానించారు.

అనంతరం నిర్వహించిన సమావేశంలో శ్రీ శివానంద స్వామి మాట్లాడారు భగవద్గీత ఒక పుస్తకం కాదని ప్రతి వ్యక్తి, సమాజం కు ఒక దిక్సూచి అని వివరించారు . భగవద్గీత పఠనం తో జీవితంలో ప్రతి సమస్య సంతోషానికి పరిష్కారం దొరుకుతుందని వివరించారు . విష్ణు సహస్రనామ పారాయణతో



కలిగి ఆనంద ం అనంతమని చెప్పారు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం షాద్నగర్ షాద్నగర్ శాఖ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా సంవత్సరం పొడుగునా చేస్తున్న పారాయణం అభినందనీయమని షాద్నగర్ శాఖ అందరికీ ఆదర్శంగా ఉందని వివరించారుభగవద్గీతలో ఉండే శ్లోకాలు సంఖ్య కనుగుణంగా పారాయణం సభ్యులు ఉండాలని ఆ దిశగా కమిటీ కృషి చేయాలని కోరారు.విష్ణు సహస్రనామ పారాయణం మండలి భవన నిర్మాణం కు స్థలం ఇచ్చిన దాత ఎలుకుర్తి నారాయణ ఎలుకుర్తి శ్రీనివాస్ స్వామీజీ సన్మానించారు.ఈ సందర్భంగా వందలాదిక తరలివచ్చిన భక్తులతో సీతారామ ఆంజనేయ స్వామి విగ్రహాలతో విజయనగర్ కాలనీ వెంకటరమణ కాలనీ లోని విధులలో పల్లకి సేవ నిర్వహించారు. దీంతో వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో మారు మోగిపోయింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకర్ రెడ్డి బాలగోపాల్ ప్రభాకర్ రెడ్డి,ఎలికట్ట వెంకటరెడ్డి, బాలయ్య, భగవంత్ గౌడ్,జనార్దన్ గౌడ్,ఇ.వెంకట్ రెడ్డి, మల్చలం రాము, యాదగిరి, శ్రీనివాస్ ,లింగం, మల్పెద్ది శ్రీనివాస్. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ షాద్నగర్ అధ్యక్ష కార్యదర్శులు స్వరాజ్ బాబు,నక్క నరసింహులు, కోశాధికారి మాణిక్యం, జనార్దన్, ఆంజనేయులు, విజయరత్నం, మాధవాచారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అకునూరు విశ్వం అగునూరు బస్వం,కొంకల చెన్నయ్య,శ్రీకాంత్ రెడ్డి,ఇబ్రహీం, మాధవులు, చంద్రశేఖర్,కృష్ణారెడ్డి, ప్రదీప్,దేవాలయ పరిసర కాలనీవాసులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

# మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**అశ్వారావుపేట/జూన్ 20,ప్రజావినికిడి:**
నియోజకవర్గం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి మండలాల్లో శుక్రవారం పర్యటించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయా ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నర పూర్తి చేసుకుందన్నారు.ఈ ఏడాదిన్నర కాలంలో ఆనాడు పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రం సుమారు 8 లక్షల 19 వేల కోట్ల అప్పులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదవాడి కళ్లలో ఆనందాన్ని చూడాలని అభివృద్ధి , సంక్షేమాన్ని రెండూ అమలు చేస్తూ వస్తుందన్నారు. ప్రతీ హామీని నెరవేర్చాలనే తపనతో ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పడానికి సంతోషిస్తున్నాని తెలిపారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆడబిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఒక్క రూపాయి చార్జీ లేకుండా ఉచిత బస్సు ప్రయాణం, 40శాతం మెస్ ఛార్జీలు పెంపు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు , రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, క్వింటా సన్నాలకు రూ. 500 బోనస్, కొత్త రేషన్ కార్డులు



పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టిందన్నారు.రైతన్నలకి ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాల్లో రూ. 17వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తే... ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన పది నెలలోనే రూ. 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు.పేదవాడు కలలు కన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటి కలను ఆనాటి ప్రభుత్వం పదేళ్లుగా కలలాగానే మిగిలిస్తే ... ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి రాగానే ఆ కోరిక నెరవేరుస్తూ వస్తుందని వివరించారు.ఆనాటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఎకరానికి రెండు విడతల్లో రూ.పదివేల రూపాయలు ఇస్తే మన ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.12 వేల రూపాయలు ఇస్తున్నాంని తెలిపారు. గత మూడు రోజుల క్రితం నుంచి రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయన్నారు.తొమ్మిది రోజుల్లోనే మొత్తం రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధులు లబ్ధిదారుల రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదవాడికి అండగా ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా ఇందిరమ్మ ప్రభుత్వం తరుపున నిలబడే అభ్యర్థులను దీవించాలని వివరించారు.

## వరంగల్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

**వరంగల్/జూన్ 20,ప్రజావినికిడి:**
వరంగల్ జిల్లా న్యాయ స్థానానికి శుక్రవారం బాంబ్ బెదిరింపు వచ్చింది. హనుమకొండ జిల్లా కేంద్రంలోని అదాలత్ సెంటర్లో ఉన్న జిల్లా కోర్టుకు గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపు కాల్ చేశారు. పోలీసులు వెంటనే అప్రమత్తమై కోర్ట్ ఆవరణలో బాంబ్ స్క్వాడ్, సుబేదారి పోలీసులు తనిఖీలు చేపడుతూ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## సింగయ్యకుటుంబానికి పదిలక్షల సాయం ప్రకటించిన జగన్

# సింగయ్య భార్యను కలసి చెక్కును అందించిన అంబటి

గుంటూరు,**జూన్ 20,ప్రజావినికిడి:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా ఏటుకూరు బైపాస్ వద్ద కారు ఢీకొని మృతి చెందిన వెంగళాయపాలెంకు చెందిన చీలి సింగయ్య కుటుంబానికి జగన్ పదిలక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, బలసాని కిరణ్ కుమార్, నూరిఫాతిమాలు శుక్రవారం వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వైసీపీ పార్టీ తరపున 10 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును అందజేశారు. సింగయ్యను ఢీకొట్టిన వాహనం వైసీపీ నేత దేవినేని అవినాష్ ప్రధాన అనుచరుడు గొట్టిపాటి హరీష్‌కు చెందినదిగా పోలీసులు గుర్తించారు. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 'సింగయ్య వైసీపీ కార్యకర్త, వైఎస్ జగన్ అభిమాని. జగన్ పర్యటనలో కారు యాక్సిడెంట్‌తో సింగయ్య మృతి చెందారు. ఆయన కుటుంబానికి



పార్టీ అండగా ఉంటుంది. విషయం తెలిసిన వెంటనే జగన్ ఆయన కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సింగయ్య భార్యకు అందించాం. సింగయ్య మృతిని కూడా ప్రభుత్వం రాజకీయం చెయ్యాలని చూసింది. జగన్ పర్యటనపై వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టినా ఎవరూ భయపడరు, వాటిపై న్యాయపోరాటం చేస్తాం. వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధిస్తే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. జగన్ పర్యటనకు ప్రజలను రానివ్వకుండా చేయాలని ప్రభుత్వం, పోలీసులు ద్వారా కుట్ర పన్నింది. ఆ కుట్రను ఛేదించుకుంటూ వేలాది మంది జనం తరలివచ్చారని అన్నారు. 'సింగయ్య వైసీపీకి కరుడుగట్టిన కార్యకర్త. యాక్సిడెంట్‌లో ఆయన చనిపోవడం బాధాకరం. ఈ విషయం తెలుసుకోగానే వైఎస్ జగన్ మమ్మల్ని అందరినీ సింగయ్య ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి అండగా ఉండమని ఆదేశించారు. జగన్ పంపిన 10 లక్షలు ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ఆ కుటుంబానికి అందించాం. సింగయ్య కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# సినిమా డైలాగులు హాలు వరకే బాగుంటాయి

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా జగన్ పర్యటన -ప్రజలు ఓ కంటకనిపెట్టి ఉండాలన్న డిప్యూటీ సిఎం**

అమరావతిం,**జూన్ 20,ప్రజావినికిడి::** అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడే వారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ సినిమా డైలాగుల చెబుతూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పవన్ స్పందించారు. 'సినిమాలో చెప్పే డైలాగ్‌లు సినిమా హాల్ వరకే బాగుంటాయి. వాటిని అనుసరిస్తామంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందే. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాల్సిందే. దీనిపై పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు. రౌడీషీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తాం. చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయాలి. కట్టడి చేయకపోగా సమర్థించేలా



మాట్లాడేవారి నేర ఆలోచనను ప్రజలంతా గమనించాలని పవన్ అన్నారు. . అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోవద్దని పవన్ కల్యాణ్ తెలిపారు. వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## 25 వేల మంది విద్యార్థులతో

# సూర్యనమస్కారాల ప్రపంచ రికార్డు...

విశాఖపట్నం**జూన్ 20,ప్రజావినికిడి:**
మనమంతా గర్వపడాల్సిన రోజని, యావత్ దేశంతో పాటు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 25 వేల మంది విద్యార్థులు ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లాకు చెందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేశారు.ఈ రోజు గిరిజన విద్యార్థులను చూస్తుంటే వారి కమిట్‌మెంట్, పట్టుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. 108 నిమిషాల్లో 108 సూర్యనమస్కారాలు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచిందని, ఒక్క పిలుపుతో వారంతా కష్టపడి దేశంతో పాటు ప్రపంచం మనవైపు చూసేలా చేసినందుకు ప్రభుత్వం తరపున విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిత్రాత్మక ప్రదర్శన ఒక ప్రపంచ రికార్డు అని, దీనిని శనివారం అధికారికంగా ప్రకటిస్తారని ఆయన వెల్లడించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులందరికీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తరపున శుభాకాంక్షలు



తెలియజేశారు.విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్నడూ జరగని విధంగా నిర్వహించి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీని కోరారని, అందుకు అనుగుణంగానే ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. శనివారం (జూన్ 21) జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొని మరో గిన్నిస్ రికార్డు సృష్టించబోతున్నారని ఆయన ప్రకటించారు.యోగా అనేది కేవలం ఆసనాలు కాదని, అది మన జీవన విధానమని, మనందరికీ క్రమశిక్షణ నేర్పుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఉన్నప్పుడు తన తండ్రి చంద్రబాబు తనతో యోగా చేయించేవారని, ఉదయాన్నే నిద్రలేవడం మొదట్లో కష్టంగా అనిపించినా, ఆయన నేర్పించిన క్రమశిక్షణ, పట్టుదల వల్లే తాను ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నానని వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. అదే క్రమశిక్షణ, పట్టుదల ఈ విద్యార్థుల్లోనూ ఉందని, దానిని ఎప్పటికీ మరువొద్దని సూచించారు.ఆంధ్రులుగా



మన కోరికలన్నీ ప్రధాని నరేంద్ర మోదీ తీరుస్తున్నారని మంత్రి లోకేశ్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపారని, విశాఖకు రైల్వే జోన్ ఇచ్చారని, నిలిచిపోయిన అమరావతి పనులను పునఃప్రారంభించారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవసరమైన సంస్థలను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నా, విశాఖ అన్నా ప్రధాని మోదీకి చాలా ప్రేమ అని, ఏడాదిలో రెండోసారి ఆయన విశాఖకు వస్తున్నారని గుర్తుచేశారు. ఆయనకు కానుకగా ఈ రోజు విద్యార్థులు సాధించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు.

ఈ విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల చూస్తుంటే తన కుమారుడు దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడని, ఈ లక్షణాలను దేవాన్ష్‌కు కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

# వైసిపి దాష్టీకం త్రట్టుకోలేకే కూటమికి పట్టం

**అప్పలు, దోపిడీలతో వ్యవస్థలను కుప్పకూల్చిన వైసిపి**

**మండిపడ్డ జనేసన ఎమ్మెల్సీ నాగబాబు**

అమరావతి**జూన్ 20,ప్రజావినికిడి:**వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు అన్నారు. గత ఏడాది నాటికి రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రూ.5 లక్షల కోట్ల అప్పులతో, వ్యవస్థల దోపిడీతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని మండిపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని నాగబాబు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజా పరిణామాలపై ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్పందించారు. 'రుణ భారంతో అప్పుజెప్పిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. స్వార్థ ప్రయోజనాలకై ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ చేసిన దాష్టీకం తట్టుకోలేక జనం గట్టిగా బుద్ధి చెప్పారు. అయినా దాష్టీకం ప్రదర్శిస్తూనే ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి హంతకులకు వంత పాడడం, పోలీస్ వ్యవస్థను బెదిరించడం దేనికి నిదర్శనం. సమస్యలు, సూచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకురండి.. ప్రతిస్పందించే యంత్రాంగం అందుబాటులో ఉందని నాగబాబు అన్నారు. ' మొదటి ఏడాదిలోనే సంక్షేమం, మౌలిక సదుపాయాలు, పారదర్శక పాలనలతో ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ముగ్గురు కలిసి మరింత అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ధీమా వ్యక్తం చేశారు.

---------

# విశాఖలో అంతర్జాతీయ యోగా డే

**వానపడితే ఆంధ్ర వర్సిటీలో ప్రత్యేక వేదిక ఏర్పాటు**

విశాఖపట్టణం,**జూన్ 20,ప్రజావినికిడి:**జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ సాగరతీరం ముస్తాబయింది. యోగాంధ్ర 2025 కోసం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిమీ మేర వేదికలు సిద్ధం చేశారు. అన్ని వేదికలలో మ్యాట్‌లు, విద్యుద్దీపాలు, ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రికార్డు స్థాయిలో ఒకేచోట 5 లక్షల మంది యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఒకవేళ వర్షం పడితే.. కార్యక్రమాన్ని కొనసాగించేందుకు ఆంధ్ర వర్సిటీలో ప్రత్యామ్నాయ వేదిక కూడా సిద్ధంగా ఉంది. జూన్ 21న ఉదయం 6.25 గంటలకు యోగాంధ్ర 2025 కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు అతిథులు ప్రసంగించనున్నారు. 6.30 నుంచి 6.45కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఏపీ ముఖ్యమంత్రి, ఏపీ ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించనున్నారు. ఇక 7 గంటలకు ఆసనాలు ప్రారంభించి.. 7.45 వరకు నిర్వహిస్తారు. దాంతో యోగాంధ్ర 2025 ముగుస్తుంది. యోగాంధ్ర 2025 నేపథ్యంలో నేడు విశాఖ నగరానికి వీవీఐపీల తాకిడి ఉంటుంది. ఇంటర్నేషనల్ యోగా డే కోసం సాయంత్రం విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ చేరుకోనున్నారు. సాయంత్రం ప్రత్యేక విమానంలో నగరానికి ప్రధాని చేరుకుంటారు. ఇప్పటికే నగరంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విమానంలో సాయంత్రం 5.30 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాకు వెళ్లి.. ప్రధానికి స్వాగతం పలుకుతారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుకుంటారు. ప్రధాని మోడీ స్వాగత కార్యక్రమాల్లో పాల్గొని పోర్టు అతిథి గృహానికి వెళ్తారు. మంత్రి నారా లోకేశ్ విశాఖ చేరుకుంటారు. రాత్రికి పార్టీ కార్యాలయంలోనే బస చేస్తారు.

# అంధ విద్యార్థుల గీతాలాపన

**భావోద్వేగంతో కంటతడి పెట్టిన రాష్ట్రపతి ముర్ము**





డెహ్రాడూన**జూన్ 20,ప్రజావినికిడి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి తన 67వ పుట్టినరోజు సందర్భంగా డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యారని చెప్పారు. 'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు.పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్లే ఒకనాటి నిశ్చయంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలి: ఎంఎల్‌సి కవిత

హైదరాబాద్,**జూన్ 20,ప్రజావినికిడి:**
ఆంధ్ర ప్రదేశ్ లో కలిపిన పోలవరం ముంపు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రగతి ఎజెండా పేరిట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించబోయే సమావేశంలో ఈ అంశంపై చర్చించాలని అన్నారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోలవరం తెలంగాణపై జలకడ్గం %-% ముంపు గోడుపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల మధ్య వివక్షకు గురవుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని తెలిపారు.లేదంటే భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని అన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని తెలిపారు. భద్రాచల శ్రీరాముని గుడి తెలంగాణలో ఉండగా



గుడికి సంబంధించిన వెయ్యి ఎకరాల దేవుని మాన్యం ఆంధ్రాలో ఉందని అన్నారు. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్త సర్వే నిర్వహించాలని సూచించారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ అంశంపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందని గుర్తు చేశారు. 2014లో ప్రధాని మోదీ మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి అన్యాయం చేశారని విమర్శించారు. ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారని, లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీ అప్పజెప్పారని మండిపడ్డారు. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని ఆరోపించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని దుయ్యబట్టారు. అప్పుడే పార్లమెంటులో తాము గళమెత్తామని, బీఆర్ఎస్ పార్టీ సభ్యులం పార్లమెంటులో మాట్లాడాము కానీ కాంగ్రెస్ సభ్యులు మాత్రం ఆ నాడు కూడా ఏమి పట్టనట్టు వ్యవహరించారని తెలియజేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆరంభం అదిరింది

**యశస్వీ జైస్వాల్ సెంచరీ**
**రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ**
**ఇంగ్లండ్‌తో తొలి టెస్టు**
**కెప్టెన్ గిల్ అజేయ శతకం**
**భారత్ మొదటి ఇన్నింగ్స్ 359/3**





లీడ్స్: ఇంతకాలం జట్టుకు ప్రధాన ఆకర్షణగా ఉన్న స్టార్ బ్యాటర్లు లేరు.. పైగా కొత్త కెప్టెన్.. దీనికి తోడు అంతగా అనుభవం లేని జట్టు కావడంతో తేలిపోవడం ఖాయమే.. సిరీస్ ఆరంభానికి ముందు భారత టెస్టు జట్టుపై విశ్లేషకుల అంచనా ఇది. కానీ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు మొదటి రోజే పట్టు వదలని ఆటతీరుతో వహ్వా అనిపించింది. తద్వారా ఇంగ్లండ్ గడ్డపై ఐదు టెస్టుల సిరీసను ఘనంగా ఆరంభించింది. బలహీనంగా భావించిన బ్యాటర్లే భారీ భాగస్వామ్యాలతో ప్రత్యర్థి బౌలర్లను చెండాడారు. కెప్టెన్‌గా గిల్ (175 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్‌తో 127 బ్యాటింగ్) తన ప్రస్థానాన్ని శతకంతో ఘనంగా మొదలెట్టాడు. అలాగే ఇక్కడ తొలి టెస్టు ఆడుతున్న ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సైతం (159 బంతుల్లో 16 ఫోర్లు, 1 సిక్స్‌తో 101) మూడంకెల స్కోరుతో ఆకట్టుకున్నాడు. ఫలితంగా శుక్రవారం ఆరంభమైన ఈ తొలి టెస్టులో భారత్ ఆట ముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 3 వికెట్లకు 359 పరుగులు చేసింది. క్రీజులో గిల్‌కు జతగా పంత్ (65 బ్యాటింగ్) ఉన్నాడు. రాహుల్ (42) ఫర్వాలేదనిపించాడు. స్టోక్స్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్ అరంగేట్రం చేయగా, 8ఏళ్ల తర్వాత కరుణ్ నాయర్ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇచ్చాడు.

%హాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

ఓపెనర్ల అండగా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనింగ్ జోడీ జైస్వాల్, రాహుల్ నిలకడైన బ్యాటింగ్‌తో శుభారంభం అందించింది. విదేశీ గడ్డపై ఆరంభంలోనే వికెట్ కోల్పోయే అలవాటున్న భారత్ ఈసారి ఎదురొడ్డి నిలిచింది. ఏకంగా 25 ఓవర్లపాటు క్రీజులో నిలిచి తొలి వికెట్‌కు 91 పరుగులు జత చేశారు. అటు బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ నిర్ణయాన్ని దెబ్బతీస్తూ ఈ ఇద్దరూ ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ సాగించారు. బంతి అప్పుడప్పుడూ స్వింగ్ అయినప్పటికీ ఓపికను కనబర్చారు. అటు చక్కటి ఎండ కాయడంతో పిచ్ ఫ్లాట్‌గా మారింది. దీంతో అవకాశం చిక్కినప్పుడల్లా ఇద్దరూ కలిసి 16 ఫోర్లు రాబట్టారు. ఇలాంటి పిచ్‌లపై చక్కటి లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసే పేసర్లు అండర్సన్, బ్రాడ్ లేని లోటు ఇంగ్లండ్ బౌలింగ్‌లో స్పష్టంగా కనిపించింది. ఈ టెస్టుకు ముందు ఇండియా 'ఎ' తరపున ఆడిన జైస్వాల్ పదేపదే ఆఫ్‌స్టంపనకు ఆవల వెళ్లే బంతులకు అవుటై నిరాశపర్చాడు. కానీ ఈసారి లోపాన్ని అధిగమించి నిలబడ్డాడు. అటు రాహుల్ చక్కటి కవర్ డ్రైవ్స్‌తో క్లాస్ బ్యాటింగ్‌ను కనబర్చాడు. అయితే అంతా సజావుగా సాగుతున్న వేళ లంచ్ బ్రేక్‌కు ముందు ఝలక్ తగిలింది. చక్కగా కుదురుకున్న రాహుల్‌ను అవుట్ స్వింగర్‌తో కార్స్ అవుట్ చేశాడు. ఇక తర్వాతి ఓవర్‌లోనే అరంగేట్ర బ్యాటర్ సుదర్శన్‌ను స్టోక్స్ డకౌట్ చేయడంతో 92/2 స్కోరుతో జట్టు లంచ్‌కు వెళ్లింది. శతక భాగస్వామ్యం: బ్రేక్‌కు ముందే టపటపా రెండు వికెట్లు తీసిన ఆనందంలో ఉన్న ఇంగ్లండ్‌ను జైస్వాల్, గిల్ విసిగించారు. రెండో సెషన్ ఆద్యంతం వికెట్ కోల్పోకుండా ఆడిన ఈ యువ ఆటగాళ్లు 123 పరుగులు అందించారు. ఈ క్రమంలో జైస్వాల్ ఇంగ్లండ్ గడ్డపై తొలి శతకం సాధించగా.. అటు గిల్ సైతం హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అటు స్కోరు సైతం 200 దాటడం విశేషం. గిల్ ఆరంభంలో వేగం కనబరుస్తూ వోక్స్ ఓవర్‌లో మూడు ఫోర్లు బాదాడు. కాసేపటికే జైస్వాల్ సైతం వోక్స్ ఓవర్‌లోనే మరో మూడు ఫోర్లు రాబట్టాడు. అలాగే చక్కటి ఫోర్‌తో గిల్ 56 బంతుల్లోనే టెస్టుల్లో తన వేగవంతమైన హాఫ్‌సెంచరీ పూర్తి చేశాడు. విరామానికి కాస్త ముందు జైస్వాల్ సెంచరీ పూర్తి చేశాడు. అయితే టీ బ్రేక్‌కు ముందు ఓవర్‌లో స్టోక్స్ ఏడు బంతులు వేయడం గమనార్హం. గిల్, పంత్ జాగ్రత్తగా..: ఆఖరి సెషన్ ఆరంభంలోనే జైస్వాల్‌ను స్టోక్స్ బౌల్డ్ చేశాడు. దీంతో మూడో వికెట్‌కు 129 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. అయితే ఆ తర్వాత కూడా ఇంగ్లండ్‌కు ఏమీ కలిసి రాలేదు. గిల్‌కు పంత్ జత కలవడంతో భారత్‌కు మరో శతక భాగస్వామ్యం అందింది. ఇద్దరూ ఎలాంటి రిస్కీ షాట్లకు వెళ్లకుండా వికెట్ కాపాడుకున్నారు. ముఖ్యంగా పంత్ తన సహజశైలిని పక్కనబెట్టి డిఫెన్స్‌కు ప్రాధాన్యమిచ్చాడు. అటు జోరు మీదున్న గిల్.. టంగ్ ఓవర్‌లో ఫోర్‌తో శతకం పూర్తి చేసుకున్నాడు. పంత్ సైతం స్లాగ్ స్వీప్‌తో ఫోర్ బాది హాఫ్ సెంచరీ అందుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ నాలుగో వికెట్‌కు అజేయంగా 138 పరుగులు అందించి తొలి రోజు ఆటను ముగించారు.

లీడ్స్‌లో తొలి వికెట్ (91)కు అత్యధిక భాగస్వామ్యం అందించిన భారత జోడీగా యశస్వీ-రాహుల్. గవాస్కర్- శ్రీకాంత్ (1984లో 64) రికార్డును అధిగమించారు.

విదేశీ గడ్డపై తొలి టెస్టు తొలి రోజే ఇద్దరు భారత బ్యాటర్లు (గిల్-జైస్వాల్) శతకాలు సాధించడం ఇది మూడోసారి. గతంలో సచిన్-సెహ్వాగ్, ధవన్-పుజార ఉన్నారు.

భారత టెస్టు కెప్టెన్సీ అరంగేట్రంలోనే శతకం బాదిన నాలుగో బ్యాటర్‌గా గిల్. గతంలో విజయ్ హజారే (164 నాటౌట్), గవాస్కర్ (116), విరాట్ (115) ఉన్నారు.

కెరీర్ తొలి టెస్టులోనే డకౌట్ అయిన పదో భారత బ్యాటర్‌గా సాయి సుదర్శన్



# సీజన్ తొలి టైటిల్‌పై నీరజ్ గురి

**నేడు పారిస్ డైమండ్ లీగ్**
**అర్ధరాత్రి 1.10 నుంచి**



పారిస్: ఇటీవలే 90 మీటర్ల మార్క్‌ను అందుకున్న భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఇప్పుడికసీజన్ తొలి టైటిల్‌పై దృష్టి సారించాడు. ఈక్రమంలో శుక్రవారం జరిగే పారిస్ డైమండ్ లీగ్‌లో విజేతగా నిలవాలని పట్టుదలగా ఉన్నాడు. కానీ జర్మనీ దిగ్గజం జులియన్ వెబర్, రెండుసార్లు వరల్డ్ చాంపియన్ అండర్సన్ పీటర్స్ (గ్రెనడా) నుంచి చోప్రాకు తీవ్ర పోటీ ఎదురు కానుంది. పారిస్ డైమండ్ లీగ్ బరిలో దిగుతున్న ఏడుగురు త్రోయర్లలో ఐదుగురు 90 మీ. మార్క్‌ను చేరుకున్న వారే కావడం గమనార్హం. ఈ లీగ్ 'వాండా డైమండ్ లీగ్' యూ ట్యూబ్ చానెల్‌లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది.

# షణ్ముఖి, గణేశ్‌లకు రజతాలు



సింగపూర్: ఆసియా కప్ లెగ్ 2 పోటీల్లో భారత యువ ఆర్చర్లు ఏడు విభాగాల్లో ఫైనల్స్ చేరినా.. రెండింటిలోనే విజయం సాధించగలిగారు. శుక్రవారం ఇక్కడ ముగిసిన అండర్-21 టోర్నీలో భారత ఆర్చర్లు మొత్తంగా రెండు స్వర్ణాలు, ఆరు రజతాలు, ఓ కాంస్యంతో కలిపి తొమ్మిది తొమ్మిది పతకాలు కొల్లగొట్టారు. మూడు విభాగాల్లో స్వర్ణ పోరులో నిలిచిన తెలుగమ్మాయి షణ్ముఖి నాగసాయి బుద్దె మూడింటిలోనూ రజతాలకే పరిమితమవగా.. మరో తెలుగు కుర్రాడు గణేశ్ మణిరత్నం తిరుమూరు కూడా రజతంతో సరిపెట్టుకున్నాడు. వ్యక్తిగత మహిళల కాంపౌండ్ విభాగం ఫైనల్లో భారత్‌కే చెందిన తేజల్ సాల్వే 146-144తో షణ్ముఖిని ఓడించి పసిడి పట్టేసింది. ఇక మిక్స్‌డ్ కాంపౌండ్ ఈవెంట్ తుదిపోరులో షణ్ముఖి/కుశాల్ దలాల్ ద్వయం 153-155తో కజకిస్థాన్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్ ఫైనల్లో షణ్ముఖి/తేజల్/తనిష్కలతో కూడిన జట్టు షూటాఫ్‌లో ఓటమిపాలై రజతంతో సంతృప్తి పడింది. ఇక, పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత కేటగిరి ఫైనల్లో కుశాల్ 149-143తో జోషువా (ఆస్ట్రేలియా)ను ఓడించి స్వర్ణం నెగ్గగా, ఇదే ఈవెంట్‌లో సచిన్ 148-146తో హిన్నే బచ్చర్ (బంగ్లాదేశ్)పై నెగ్గి కాంస్యం అందుకున్నాడు. కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్ స్వర్ణ పోరులో గణేశ్ తిరుమూరు/కుశాల్/మిహిర్‌లతో కూడిన జట్టు 231-235తో కజకిస్థాన్ చేతిలో ఓడి రజత పతకంతో సరిపెట్టుకుంది. ఇక, రికర్వ్ పురుషుల టీమ్ విభాగంలో విష్ణు చౌదరి/పరాస/జుయెల్‌లతో కూడిన త్రయం స్వర్ణం చేజార్చుకుంది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో విష్ణు/వైష్ణవి 0-6తో ఇండోనేసియా జంట చేతిలో ఓటమిపాలై రజతం అందుకుంది.



# నల్లటి బ్యాండ్లతో బరిలోకి దిగిన టీమిండియా క్రికెటర్లు



భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రారంభమైన మొదటి టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్, భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి మ్యాచ్ లీడ్స్‌లోని చారిత్రాత్మక హెడింగ్లీ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో యంగ్ ప్లేయర్ సుదర్శన్ తన టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టగా, మరో సీనియర్ ప్లేయర్ కరుణ్ నాయర్ కూడా 8 సంవత్సరాల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో, రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి చేతి బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్‌లు ధరించారు. జాతీయ గీతానికి ముందు రెండు జట్లు రెండు నిమిషాల మౌనం పాటించాయి. జూన్ 12న, అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం %ూ×%171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 270 మందికి పైగా మరణించారు. జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ప్రయాణీకులలో 169 మంది భారతీయులు, బ్రిటన్, పోర్చుగల్ మరియు కెనడా పౌరులు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 270 మందికి పైగా ఈ ఘోర ప్రమాదంలో మరణించారు. దీనికి సంతాప సూచకంగానే ఇరు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్లు ధరించి మైదానంలోకి దిగారు.

# భారీగా పెరిగిన వింబుల్డన్ ప్రైజ్‌మనీ



ప్రతిష్ఠాత్మకమైన వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో సింగిల్స్ టైటిల్స్ సాధించే ఆటగాడికి భారీ నగదు నజరానా లభించనుంది. 2025లో జరిగే వింబుల్డన్ టోర్నీ కోసం రూ.624 కోట్ల నగదు బహుమతిని అందించాలని ఆల్ ఇంగ్లండ్ క్లబ్ అధికారులు నిర్ణయించారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ మొత్తం ఏడు శాతంఅధికం కావడం విశేషం. విజేతగా నిలిచే ఆటగాడికి రూ.34 కోట్ల నగదు బహుమతిని అందజేస్తారు. 2024తో పోలిస్తే ఇది 11.1 శాతం అధికం కావడం గమనార్హం. కాగా, వింబుల్డన్ టోర్నీలో పురుషులు, మహిళల విజేతలకు సమాన బహుమతి ఇవ్వడం అనవాయితీగా వస్తోంది. ఇక తొలి రౌండ్‌లో నిష్క్రమించే ఆటగాళ్లకు రూ.76 లక్షల ప్రైజ్‌హనీ లభిస్తోంది. కాగా, గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లలో వింబుల్డన్ ప్రత్యేక స్థానం ఉన్న సంగతి తెలిసిందే. ఈ టోర్నమెంట్‌లో టైటిల్ సాధించడాన్ని ఆటగాళ్లు చాలా గర్వంగా భావిస్తారు. కాగా, వింబుల్డన్ 2025 సీజన్‌కు ఈ నెల 30న తెరలేవనుంది.

# టైగర్ పేరు.. క్లీన్ కారా



: మెగా ఫ్యామిలీలో ఇప్పుడు ఫుల్ ఫ్యామిలీతో ఆడుకోగలిగే వయసు వచ్చింది క్లీన్ కారాకు. రామ్ చరణ్, ఉపాసన దంపతులు తల్లిదండ్రులయ్యి సంవత్సరం దాటుతోంది. తన కూతురు క్లీన్ కారా జన్మదినాన్ని ప్రత్యేకంగా సెలబ్రేట్ చేస్తూ ఉపాసన చేసిన తాజా పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ముద్దుగా కనిపిస్తున్న టైగర్ కబ్, ఉపాసన చేతిలో క్లీన్ కారా ఉన్న ఫోటోలు అభిమానుల మనసులను గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాసన తన పోస్టులో, "సరిగ్గా సంవత్సరం క్రితం, ఈ టైగర్ కబ్ పుట్టింది. ఇప్పుడు అది ఎంతో చురుకైన టైగ్రెస్‌గా మారింది. ఇది ఇప్పుడు మా క్లీన్ కారాతో తన పేరును పంచుకుంటోంది. ఈ ప్రత్యేక గిఫ్ట్‌కి హైదరాబాద్ జూ సూపర్ కృతజ్ఞతలు" అంటూ పేర్కొన్నారు. ఫోటోలలో ఒక దానిలో పసివాడిగా టైగర్ కబ్, మరొకదిలో పెద్దగా పెరిగిన టైగ్రెస్‌ను ఆమె కూతురితో కలిసి చూసిన మూమెంట్ ఉంది. ఈ ఫోటోలు ద్వారా వారు తీసుకున్న కేర్ డెడికేషన్ స్పష్టంగా కనిపిస్తుంది. టైగ్రెస్‌కు క్లీన్ కారా పేరు పెట్టడమే కాదు, "వన్యప్రాణులు అడవిలోనే ఉండాలి, అయితే అతి పెద్ద గౌరవంతో వాటిని సంరక్షించే ప్రయత్నాలను మేము మద్దతు ఇస్తాం" అంటూ ఉపాసన భావోద్వేగంగా వెల్లడించారు. క్లీన్ కారా బర్త్‌డే సందర్భంగా ఇలా ఒక టైగ్రెస్‌కు తన పేరును పెట్టడం మెగా ఫ్యామిలీని ప్రేమించే ప్రతి ఒక్కరినీ హత్తుకుంది. ఈ పోస్ట్‌లో ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ కూడా స్పందిస్తూ, "అత్యంత మధురం. మీ ముద్దుల లిటిల్ కబ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ కామెంట్ చేశారు. ఇదే సమయంలో ఎంతో మంది సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కూడా తమ శుభాకాంక్షలను తెలియజేశారు. ఇలా రామ్ చరణ్ - ఉపాసన కూతురి బర్త్‌డే సెలెబ్రేషన్ సోషల్ మీడియాలో హడావిడిగా మారింది. ఇక రామ్ చరణ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో "నన్ను క్లీన్ కారా నాన్న అని పిలిచే రోజే, అందరికీ ఆమెను పరిచయం చేస్తాను" అని చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికీ వారు తమ కూతురి ముఖాన్ని పూర్తిగా రివీల్ చేయకపోయినా, ఈ పిక్స్ మాత్రం భావోద్వేగాలను వ్యక్తపరచేలా ఉన్నాయి. ఇక మెగా డాటర్ దర్శనం ఎన్నటికీ జరుగుతుందో చూడాలి.

# డ్రాగన్ లో టాలీవుడ్ నేచురల్ బ్యూటీ!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో పాన్ ఇండియాలో %-%డ్రాగన్%-% తెరకె క్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో తారక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తోంది. సౌత్ భామల్ని హీరో యిన్లగా ఎంపిక చేయడం అన్నది ప్రశాంత్ నీల్ కి సెంటిమెంట్. %-%కేజీఎఫ్%-% లో శ్రీనిధి శెట్టి అలాగే ఛాన్స్ అందుకుంది. అటుపై తీసిన సలార్%లోనూ శ్రుతి హాసన్ కి అలాగే అవకాశం వచ్చింది.డ్రాగన్%-% సెట్స్ లో ఉన్న సమయంలో రుక్మిణీ వసంత్ కి తెలుగు ఆఫర్లు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. నిర్మాతలు అడ్వాన్స్ లు చెల్లించడానికి రెడీగా ఉన్నారు. ఇంకా ఈ సినిమాలో చాలా బలమైన పాత్రలు కనిపించనున్నాయి. ఇదే చిత్రంలో తెలుగు నటి ఆనంది కి కూడా ఛాన్స్ వచ్చిందిట. అమ్మడిని ఓ కీలక పాత్రకు ఎంపిక చేసినట్లు సమాచారం. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే కొన్ని సన్నివేశాల్లో ఆనంది పాత్ర కీలకంగా ఉంటుందని అంటున్నారు.ఇదే నిజమైతే ఆనంది కెరీర్ టర్నింగ్ తీసుకున్నట్లే . ఇప్పటికే తెలుగు, తమిళ్ లో చాలా సినిమాలు చేసింది. కానీ స్టార్ హీరోల చిత్రాల్లో అవకాశాలకు మాత్రం దూరంగానే ఉంది. ట్యాలెంటెడ్ బ్యూటీ అయిన సరైన అవకాశాలు రాకపోవడంతో పెద్దగా వెలుగులో కి రాలేకపోయింది. కానీ డ్రాగన్ అవకాశం గనుక నిజమైతే ఆనంది కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సక్సస్ అయితే పాన్ ఇండియాలో గుర్తింపు దక్కుతుంది.ఇటీవలే రిలీజ్ అయిన %-%భైరవం%-%లో ఆనంది నటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోలేదు. ప్రస్తుతానికి తమిళ్ అవకాశాలు కూడా చేతిలో లేవు. ఈ నేపథ్యంలో %-%డ్రాగన్%-% ఛాన్స్ అమ్మ డికి బిగ్ రిలీఫ్ అనొచ్చు. ఆనంది కెరీర్ ప్రారంభించి ఇప్పటికే దశాబ్దం దాటిన సంగతి తెలిసిందే.



# ఇద్దరు భామలతో శర్వానంద్ రొమాన్స్



యంగ్ హీరో శర్వానంద్ సక్సెస్ కోసం పోరాటం చేస్తున్నాడు. కొంత కాలంగా శర్వాకి విజయాలు చెంత చేర కపోవడంతో కసిగా పని చేస్తున్నాడు. ఒకేసారి రెండు..మూడు సినిమాలు సెట్స్ లో పెట్టాడు. ప్రస్తుతం శర్వానంద్ హీరోగా నటిస్తోన్న 35, 36, 37 చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. 35వ చిత్రం %-%నారీ నారీ నడుమ మురారీ%-%. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. ఇదొక ట్రయాంగిల్ లవ్ స్టోరీ.వినోదానికి పెద్ద పీట వేసారు. శర్వానంద్ పాత్ర గత చిత్రాలకు భిన్నంగా ఉంటుంది. ఇందులో శర్వాకి జోడీగా ముగ్గురు భామలు నటిస్తున్నారు. సాక్షి వైద్య, సంయుక్త మీనన్ తో పాటు మరో భామ నటిస్తున్నట్లు సమాచారం. అలాగే శర్వానంద్ 37వ చిత్రం %-%భోగి%-%. సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. మరో హీరోయిన్ కు ఛాన్స్ ఉందని సమా చారం.ఆ పాత్ర కోసం భామను తీసుకోవాలనుకుంటున్నారుట. 1960ల నేపథ్యంలో తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా రూపొందుతోంది. ఇదొక పీరియడ్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. ఈ రెండు చిత్రాలు అప్ డేట్స్ లో కనిపిస్తున్నాయి. 36వ చిత్రం కూడా ప్రకటించారు. కానీ ఇంకా ఈ సినిమా పట్టాలెక్కినట్లు లేదు. ఇందులో కూడా కథానుగుణంగా ముగ్గురు హీరోయిన్లు ఉంటారని సమాచారం.ఇంత వరకూ శర్వానంద్ ఒకేసారి ముగ్గురు హీరోయిన్లతో కలిసి నటించడం జరగలేదు. ఆ రకంగా ఇదే తొలి అనుభవం. గతంలో ఇద్దరు భామల ముద్దుల ప్రియుడిగా నటించాడు కానీ ముగ్గురు భామల ముద్దుల ప్రియుడు అవ్వడం ఇదే తొలిసారి. మరి శర్వా ఆన్ సెట్స్ అనుభవాలు ఎలా ఉన్నాయన్నది త్వరలోనే బయట పడుతుంది.

# నాని హిట్-3 సినిమాకు చిక్కులు

## కథను కాపీ కొట్టారంటూ కోర్టుకెక్కిన రచయిత




నాచురల్ స్టార్ నాని హీరోగా, శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హిట్-3'. మే 1వ విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించింది. నాని కెరీర్‌లోనే 100 కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే తాజాగా ఈ సినిమా చిక్కుల్లో పడింది. ఈ సినిమాలో తన కథను కాపీ కొట్టారని అంటూ.. ఓమహిళ కోర్టుకెక్కింది. హిట్-1, హిట్-2 చిత్రాల సిరీస్‌లో భాగంగా శైలేష్ హిట్-3ని తెరకెక్కించారు. అయితే తన స్టోరీని కాపీ కొట్టారంటూ మహిళా రచయిత విమల్ సోని మద్రాస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతేకాక విమల్ సోని నానికి వీరాభిమాని అని పేర్కొన్నారు. తాను రాసిన ఏజెంట్ 11, ఏజెంట్ కథల నుంచి హిట్-3 సినిమాను తీశారని ఆమె తెలిపారు. దీంతో హిట్-3 మేకర్స్‌పై కాపీరైట్ కేసు వేశారు. ఆమె రచించిన ఒరిజినల్ కాపీని కోర్టుకు సమర్పించారు. అయితే గతంలో కూడా దర్శకుడు శైలేష్ కొలను ఇలాంటి వివాదాన్ని ఎదురుకున్నారు. వెంకటేష్ హీరోగా ఆయన 'సైంధవ్' అనే సినిమాను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథను కూడా కాపీ కొట్టారు అంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి.

# గ్యాప్ ను బ్యాలెన్స్ చేయబోతున్న కీర్తి

మహానటి సినిమాతో తిరుగులేని నటిగా ప్రూవ్ చేసుకున్న కీర్తి, కెరీర్ బాగా రన్ అవుతున్న టైమ్ లో పెళ్లి చేసుకుని మ్యారేజ్ లైఫ్ లోకి అడుగుపెట్టింది. పెళ్లికి ముందు కీర్తి సురేష్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తూ చేసిన బేబీ జాన్ సినిమాలో కెరీర్లో ఎన్నడూ లేనంతగా గ్లామర్ ఒలకబోసింది. కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడంతో కీర్తి చేసిన గ్లామర్ షో మొత్తం వేస్ట్ అయిపోయింది. బేబీ జాన్ తో పాటూ పెళ్లికి ముందు కీర్తి చేసిన అక్క వెబ్ సిరీస్ లో కూడా అమ్మడు కాస్త హాట్ గానే కనిపించనుందని తెలుస్తోంది. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్ల పాటూ మ్యారేజ్ లైఫ్ ను ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో రెస్ట్ లో ఉన్న కీర్తి ఇప్పుడు మళ్లీ కెరీర్ ను ఫుల్ స్పీడ్ లో పరుగులు పెట్టించాలని చూస్తోందట. అందులో భాగంగానే మళ్లీ తన కెరీర్ పై ఫోకస్ చేయబోతుందని తెలుస్తోంది బాక్సాఫీస్ వద్ద వచ్చిన గ్యాప్ ను బ్యాలెన్స్ చేయడానికి కీర్తి వరుస సినిమాలతో ప్రేక్షకుల్ని పలకరించబోతున్నట్టు సమాచారం. అందులో భాగంగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాగా తెరకెక్కిన రివాల్వర్ రీటా సినిమాను ఆగస్ట్ 27న రిలీజ్ చేయనున్నట్టు రీసెంట్ గా అనౌన్స్‌మెంట్ వచ్చింది. దీని కంటే ముందుగా సుహాస్ తో చేసిన ఉప్పు కప్పురంబు సినిమాతో ఆడియన్స్ ను పలకరించనుంది కీర్తి. అయితే ఉప్పు కప్పురంబు సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. జులై 4 నుంచి ప్రైమ్ వీడియోలో ఉప్పు కప్పురంబు స్ట్రీమింగ్ కు రానున్నట్టు మేకర్స్ రీసెంట్ గానే అనౌన్స్ చేశారు. అక్క సిరీస్ ను కూడా నెట్‌ఫ్లిక్స్ త్వరలోనే రిలీజ్ చేయాలని చూస్తోన్నట్టు తెలుస్తోంది. అవి కాకుండా తమిళంలో కన్నివేడి చేస్తోంది. అలాగే విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధన, బలగం వేణు ఎల్లమ్మలో కూడా కీర్తి ఆల్మోస్ట్ ఫైనల్ అయిందని టాక్. వీటితో పాటూ బాలీవుడ్ లో కూడా కీర్తి ఓ సినిమా చేస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి కీర్తి సురేష్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో త్వరలోనే ఆడియన్స్ ను అలరించబోతుంది.



## అల్లు అర్జున్, అట్లీ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్

# యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ?



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా వస్తున్నా సంగతి తెలిసిందే. బన్నీ కెరీర్ లో 22వ సినిమాగా వస్తున్న ఈ సినిమాపై ఇప్పటి నుండే అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. కోలీవుడ్ బిగ్గెస్ట్ ప్రొడక్షన్స్ లో ఒకటైన సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్ పై ఈ సినిమాను నిర్మిస్తోంది. దీపికా పాడుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు.కాగా ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు అనే క్యూరియాసిటీ నెలకొంది. అనిరుధ్, సాయి అబ్యాంకర్ వీరి ఇద్దరు పేర్లు గత కొన్ని నెలలుగా వినిపిస్తున్నాయి. కానీ ఎవరిని లాక్ చేయలేదు మేకర్స్. ఇప్పుడు అందుతున్న విస్వసనీయ సమాచారం ప్రకారం అల్లు అర్జున్, అట్లీ సినిమాకు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను ఫిక్స్ చేసారని తెలిసింది. త్వరలోనే ఈ విషయాన్నీ అధికారకంగా ప్రకటించ బోతున్నారట మేకర్స్. కోలీవుడ్ లో ఇప్పుడు సాయి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాడు. ఇప్పటికే సూర్య నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం కరుప్పు తో పాటు లోకేష్ కనగరాజ్ నిర్మిస్తున్న బెంజ్, ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ సినిమాలకు మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పుడు అల్లుఅర్జున్ ? అట్లీ కాంబోకు కు కూడా ఈ యువ సంచలం మ్యూజిక్ ఇస్తుండడం మనోడి క్రేజ్ ఎలా ఉందొ తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613